'ఉపాధి' పనులపై అభ్యంతరం

ఎల్లారెడ్డిపేట, మే 15: గుండారంలో అటవీ భూమిని సంరక్షించే చర్యల్లో భాగంగా నర్సరీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులు చేపట్టేందుకు పూనుకోగా, అక్కడ పోడు భూమి ఉందంటూ బుధవారం కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. గుండారంలో పోడు భూమికి ఒక కమిటీ వేసి లబ్ధిదారుల వివరాలను సేకరించారు. పూర్తిగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అక్కడ పోడు భూమి లేదంటూ అటవీశాఖ అధికారులు తేల్చి చెప్పారు. ఇప్పటికే వన సంరక్షణలో భాగంగా కందకాల సైతం తవ్వించి మొక్కలు నాటారు. అదే ప్రాంతంలో మొక్కల సంరక్షణ కోసం ఫీల్‌అసిస్టెంట్ శ్రీను ఉపాధి పనులు చేయిస్తుండగా, గ్రామానికి చెందిన కొందరు అక్కడ పోడు భూమి ఉందని పనులు నిలిపివేయాలని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై పారెస్ట్ బీట్ ఆఫీసర్ తిరుపతినాయక్‌ను వివరణ కోరగా, అక్కడ పోడు భూమి లేదని ఉపాధిహామీ పనులు చేయిస్తున్నామని, ఎవరైనా అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

బహిరంగ ప్రకటన

1. దూస రమేష్, M/s ఆదిత్య మాన్ పవర్ కాన్సల్టెన్సీ యజమాని, సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ నం. B-1257/TEL/PER/100/05/9583/2019 అను నేను 16-05-2024 నుండి నా సంస్థను మూసివేయాలి ఉదేశిస్తున్నాను

2. దేనికి సంబంధించి నా కంపెనీపై ఏదైనా క్లెయిమ్ కలిగి వున్నచో సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులలో తెలియజేయవలెను తదుపరి నాకు గాని నా సంస్థలో పని చేస్తున్న ఉద్యోగస్తులకు ఎలాంటి సంబంధం లేదు. ఫిర్యాదు కాపీలను ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఏమిగ్రాంట్స్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 9వ అంతస్తు, అక్బర్ భవన్, సత్యమార్గ, చాణక్యపురి, న్యూ ఢిల్లీ-110021 కూడా పంపవచ్చును.

ఇట్లు: సం/- **దూస రమేష్,**
యజమాని, M/s. ఆదిత్య మాన్ పవర్ కాన్సల్టెన్సీ
H.No. 2-4-73, ఫస్ట్‌ఫ్లోర్, సర్దార్ నగర్, సిరిసిల్ల టౌన్, రాజన్న సిరిసిల్ల జిల్లా, పిన్ నెం. 505301.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు శ్రీ జంగా జంపిరెడ్డి, S/o. ఎల్లారెడ్డి, బండలింగంపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 4-17 మరియు దీని యొక్క ఖాళీ స్థలం కలిపి మొత్తం దీని విస్తీర్ణం: 124 చ॥గ॥, బండలింగంపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 15-05-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: sd/- **పిన్నింటి అశోక్,** అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1, వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గుడిచెరువు పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- క్షేత్రస్థాయిలో ఆలయాభివృద్ధి, పార్కు పనుల పరిశీలన

వేములవాడ టౌన్: అభివృద్ధి పనులపై సూచనలు చేస్తున్న కలెక్టర్ అనురాజ్ జయంతి

వేములవాడ టౌన్, మే 15: రాజన్న ఆలయ గుడి చెరువు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి, పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అనురాజ్ జయంతి అధికారులను ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ వద్ద కొనసాగుతున్న నిర్మాణాలను అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి పరిశీలించారు. పార్కు, ఇతర నిర్మాణాలను పర్యవేక్షించి, మాట్లాడారు. ఆధునిక టెక్నాలజీని సంప్రదాయబద్ధంగా, ఆధ్మాత్మికత ఉట్టిపడేలా పనులు చేపట్టాలని సూచించారు. పిల్లల ఆటస్థలాలు మరింత ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలని, ఆడుకునే పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. వాకింగ్ ఏరియా, ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ జూన్ 15 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సమీపంలో వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పార్కును పరిశీలించి కమిషనర్ అన్వేష్‌కు సూచనలు చేశారు. ఇక్కడ టూరిజం శాఖ సీఈ వెంకటరమణ, డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్‌రెడ్డి, డీటీసీపీవో అన్సారీ, తదితరులు ఉన్నారు.

స్వయంసంఘాల మహిళలతో సమీక్ష

కలెక్టరేట్, మే 15: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌లో స్వయం సంఘాల మహిళా గ్రూపు సభ్యులతో కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశంల నిర్వహించారు. స్వయం సంఘాల గ్రూపులకు చెందిన మహిళలు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నూతన ఆలోచనలతో ముందుకెళ్లాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యంత్రాలపై విస్తరాకులు, పేపర్ ప్లేట్స్, చట్నీలు, వక్కపొడి, లెదర్ బ్యాగ్స్, స్వీట్స్, సమోసాలు, పిండి వంటలు, మగ్గం వర్క్స్ ఇతర సామగ్రి తయారు చేసి విక్రయించే వారితో ఆయన మాట్లాడారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, మెప్మా డీఎంసీ రాజేశం, తదితరులు ఉన్నారు.

క్రీడాసంబురం

- పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో 20నుంచి క్రీడాపోటీలు
- జట్ల పేర్లు నమోదుకు ఆహ్వానం

తెలంగాణ చౌక్, మే 15: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో యువకులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని పట్టణ సీఐ రఘుపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ స్థాయిలో యువకులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు తమ జట్టు వివరాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

20 నుంచి 25 దాకా..

ఇల్లంతకుంట, మే 15: మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20నుంచి 25 దాకా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ రాజుగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేర్ల నమోదు కోసం పోలీస్ సిబ్బంది శ్రీనివాస్‌రావు (8712537607) , లక్ష్మీనారాయణ (9493005749), శ్రీకాంత్ (9010467848)ను ఈ నెల 18 నుంచి సంప్రదించాలని సూచించారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, మే 15: పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రమాకాంత్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రతి గ్రామం నుంచి వాలీబాల్, కబడ్డీ టీమ్‌ల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు పూర్తి వివరాల కోసం నంబర్లలో (8712537530, 9000457637) సంప్రదించాలని సూచించారు.

క్రీడాకారులకు ఆహ్వానం

వేములవాడ, మే 15: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీలకు క్రీడాకారులను ఆహ్వానిస్తున్నట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు నంబర్‌ను (9666797179) సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

రుద్రంగి, మే 15: మండల కేంద్రంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ అశోక్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కబడ్డీ, వాలీబాల్ పోటీల కోసం ఆసక్తి గల క్రీడాకారులు తమ టీమ్ వివరాలను పోలీస్ స్టేషన్‌లో అందించాలని తెలిపారు.

సిరిసిల్ల రూరల్, మే 15: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తంగళ్లపల్లిలో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. క్రీడాకారులు పోలీస్‌స్టేషన్‌లో టీమ్ వివరాలను ఇవ్వాలని కోరారు. వివరాల కోసం నంబర్‌ను (9848742811) సంప్రదించాలన్నారు.

తలనీలాలు సమర్పించి.. కోడెమొక్కు చెల్లించి..

వేములవాడ టౌన్, మే 15: వేసవి సెలవులు కావడంతో వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం బుధవారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. తర్వాత స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.6లక్షల ఆదాయం సమకూరగా, రాజన్నను దాదాపు ఐదు వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు.

స్వామివారికి కోడె మొక్కు తీర్చుకుంటున్న భక్తులు

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, మే 15: బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు-2024కు ఆన్‌లైన్‌లో గ్రాండ్ టెస్టులను నిర్వహిస్తున్నందున అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్ పీఎస్సీ గ్రూప్ -1 అభ్యర్థులకు ఈ నెల 18, 20, 22, 25, 27, 29, 31, జూన్ 1, 3 తేదీల్లో ఆఫ్‌లైన్ పద్ధతిలో బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్-2024 అభ్యర్థులకు ఈ నెల 23, 26, 28, 30, జూన్ 2, 4, 6, 8, 10, 12 తేదీల్లో గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. గ్రాండ్ టెస్టులకు హాజరయ్యేందుకు అభ్యర్థులు వెబ్‌సైట్ (www.tsbcstudycircle .cgg.gov.in) లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం నంబర్లలో (93818 88749, 77026 50209) సంప్రదించాలని సూచించారు.

కళాశాలలో ప్రవేశాలకు..

కలెక్టరేట్, మే 14: రిప్యూటెడ్ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఏ వినోద్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. పదో తరగతిలో 7జీపీఏ, ఆ పైగా గ్రేడ్ పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. విద్యార్థులు వెబ్‌సైట్‌లో (http://telanganaepass.cgg.gov.in) ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

రుద్రంగిలో రైతులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి, మే 15: వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. లారీల కొరత లేకుండా చూడాలన్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలుంటే తమను సంప్రదించాలని సూచించారు.

కొనుగోళ్లలో జాప్యం జరుగనీయద్దు

వీర్నపల్లి, మే15: ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగనీయవద్దని డీఆర్డీవో శేషాద్రి ఆదేశించారు. ఎర్రగడ్డతండాలోని కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. కేంద్రాల్లో రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోజుల తరబడి కేంద్రాల్లో ధాన్యం నిల్వ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. ఆయన వెంట డీపీఎం పాపారావు, ఏపీఎం నర్సయ్య, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఎల్లారెడ్డిపేట, మే 15: నారాయణపూర్ గ్రామానికి చెందిన అనుప రాజు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎవర్‌గ్రీన్ యూత్ సభ్యులు బుధవారం పరామర్శించారు. వారి వంతుగా రాజు కూతురు మనుశ్రీ పేరిట ₹30వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సంబంధిత బాండ్‌ను రాజు భార్య శిరీషకు అందించారు. ఇక్కడ సిరిపురం మహేందర్, స్వామి, మజీద్, క్రాంతి, శేఖర్, రవి, విక్రమ్ తదితరులు ఉన్నారు.

ఏఎన్ఎంపై ఫిర్యాదు

సిరిసిల్ల రూరల్, మే 15: తంగళ్లపల్లి మండలం రామచంద్రాపూర్‌కు చెందిన ఏఎన్ఎం కరుణపై గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి నేరెళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారికి ఫిర్యాదు చేశాడు. విధి నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తున్నదని, తన మూడో సంతానమైన కుమారుడికి తొమ్మిదో నెలల వ్యాక్సిన్ సమయం వచ్చినా సమాచారం ఇవ్వలేదన్నారు. ఈ మేరకు ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

'దోస్త్' ద్వారా అడ్మిషన్లు పొందాలి

కళాశాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సీ అఖిల్‌మహాజన్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్

వేములవాడ రూరల్, మే 15: ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో అగ్రహారం డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఎస్సీ అఖిల్‌మహాజన్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, కార్పొరేట్‌కు దీటుగా వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ అధ్యాపకులు మధురాజేశ్, మధుబాబు, రాజేశ్, ప్రభాకర్, శాంతి రాజు ఉన్నారు.

దర్యాప్తునకు ఆదేశాలు

వేములవాడ, మే 15: ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు కోసం వేములవాడ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8న వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం పార్లమెంట్ ఎన్నికల బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొన్న విషయం తెలిసిందే. అయితే, రాజన్నను దర్శించుకునే సమయంలో బీజేపీ ఎన్నికల గుర్తు కమలం పువ్వు సింబల్‌ను ధరించారని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ ఫిర్యాదు చేశారు. ఆలయంలోకి కమలం పువ్వు గుర్తు ధరించి వెళ్లి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారని ఫిర్యాదు చేయడంతో నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ దర్యాప్తునకు ఆదేశించారు. ఈ విషయమై ఆయనను వివరణ కోరగా రిటర్నింగ్ అధికారి ద్వారా వచ్చిన ఫిర్యాదును స్వీకరించి దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు.

108లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

చందుర్తి, మే 15: జోగాపూర్ అనుబంధ గంగిరెడ్డుల కాలనీలో గంట స్వప్నకు బుధవారం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. సిబ్బంది గ్రామానికి చేరుకొని ఆమెను దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం వారిని పీహెచ్‌సీకి తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈఎంటీ విక్రమ్, ఆశ కార్యకర్త, పైలట్ బాబుకు స్వప్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో 15 మందికి గాయాలు

వేములవాడ, మే 15: పిచ్చికుక్కల దాడిలో 15మందికి గాయాలయ్యాయి. భగవంతరావునగర్, శివసాయినగర్ పరిసరాల్లో రెండు రోజులుగా పిచ్చికుక్కలు ప్రజలపై దాడికి దిగుతున్నాయి. మంగళవారం ఆరుగురు పై దాడి చేయగా, బుధవారం భగవంతరావునగర్ చెందిన గంప మణికంఠపై దాడి చేసింది. ఇక మంజునాథ్ (7) వెంబడించి గాయపరిచింది. వీరితోపాటు మరో ఏడుగురు పై కూడా దాడి చేయగా, ఏరియా దవాఖా నలో చికిత్స పొందారు. రెండు రోజులుగా కుక్కలు దాడి చేస్తుండగా పట్టణవాసులు బెంబేలెత్తిపోతున్నారు.

డిగ్రీలో ప్రవేశాల కోసం 'దోస్త్'

- మే 6 నుంచి ప్రారంభమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు
- ఈనెల 20 నుంచి వెబ్ ఆప్షన్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కళాశాలల్లో సలహా, సహాయక కేంద్రాలు

కమాన్‌చౌరస్తా, మే 15 : డిగ్రీ విద్యార్థుల ప్రవేశాల కోసం ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి ఇటీవల దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, మే 6వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలకు అనుబంధంగా ఉన్న కళాశాలల్లో సలహా, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నారు. ఇందులో సీట్లను మూడు విడుతల్లో భర్తీ చేయనుండగా, బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు.

ముఖ్యమైన తేదీలు

మొదటి దశ రిజిస్ట్రేషన్ : మే 6 నుంచి 25 వరకు
వెబ్ ఆప్షన్ల నమోదు : మే 20 నుంచి
సీట్ల కేటాయింపు : జూన్ 6
రెండో దశ రిజిస్ట్రేషన్ : జూన్ 6 నుంచి 13 వరకు
వెబ్ ఆప్షన్ల నమోదు : జూన్ 6 నుంచి 14వ తేదీ వరకు
సీట్ల కేటాయింపు : జూన్ 18
మూడో దశ రిజిస్ట్రేషన్లు : జూన్ 19 నుంచి జూన్ 25 వరకు
వెబ్ ఆప్షన్ల నమోదు : జూన్ 19 నుంచి 26 వరకు
సీట్ల కేటాయింపు : జూన్ 29

సులువుగా రిజిస్ట్రేషన్..

దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం విద్యార్థులు ముందుగానే తమ ఆధార్‌కు ఫోన్ నంబర్ లింక్ చేసుకుని పెట్టుకుంటే సరిపోతుంది. టీ- యాప్ ద్వారా https://dost.cgg.gov.in విద్యార్థులు లాగిన్ కాగానే వారికి దోస్త్ ఐడీ, పిన్ నంబరు వస్తుంది. వీటిని ఉపయోగించి దరఖాస్తు పూర్తి చేసుకోవాలి. ఇందులో కోర్సులు, కళాశాలల వారీగా ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. కోరుకున్న కళాశాలలో సీటు వస్తే సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకోవాలి. ఏ దశ కౌన్సెలింగ్‌లో అయినా సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా ఎంపిక చేసుకున్న కళాశాలకు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు అందజేసి, ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల్లో అవకాశం..

'దోస్త్' లాగిన్‌తో ఆన్‌లైన్ ఫాం నింపే క్రమంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వివరాలను చూసుకోవచ్చు. తమకు నచ్చిన, అందుబాటులో ఉండే యూనివర్సిటీలో దానికి అనుసంధానంగా ఉన్న కళాశాలలో ప్రవేశం సులువుగా పొందవచ్చు.

మొబైల్ యాప్ ద్వారా నమోదు

- విద్యార్థి హాల్ టికెట్, పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబర్లు, ఇతర వివరాలు (అభ్యర్థి పేరు, తండ్రి, తల్లి పేరు, లింగం, అభ్యర్థి ఫొటోగ్రాఫ్) నమోదు చేయాలి. అన్నీ సవ్యంగా ఉన్నట్లు ధ్రువీకరణ అయితే దోస్త్ ఐడీ సమాచారం వస్తుంది.
- ఎస్ఎంఎస్, యాప్ ద్వారా దోస్త్ రిఫరెన్స్ ఐడీ, పిన్ సమాచారం అందుతుంది.
- ఆ తర్వాత దోస్త్ ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, వెబ్ ఎంపికలను ఉపయోగించుకుని తదుపరి ప్రక్రియ కోసం వెళ్లవచ్చు.
- రిజిస్ట్రేషన్ రుసుం ₹200 చెల్లించడం ద్వారా దోస్త్‌లో రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. తదుపరి దోస్త్ ఐడీ పొందుతారు.
- రిజిస్ట్రేషన్ తర్వాత విద్యార్థులకు దోస్త్ ఐడీ, పిన్ వస్తుంది.
- ప్రవేశ ప్రక్రియ ముగిసే వరకు దోస్త్ ఐడీ, పిన్‌ను జాగ్రత్తగా, గోప్యంగా ఉంచాలి.
- దరఖాస్తు ఫారం తెరవడానికి దోస్త్ ఐడీ, పిన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి లాగిన్ కావాలి.
- దరఖాస్తు ఫారం నింపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒక్కసారి వివరాలు ఇచ్చిన తర్వాత దానిని సవరించుకునే అవకాశం ఉండదు. తర్వాత విద్యార్థులు తమకు నచ్చిన కాలేజీలు/కోర్సులను ప్రాధాన్యతా క్రమంలో ఎంచుకోవడం కోసం వెబ్ ఎంపిక చేసుకోవాలి. కాలేజీ, కోర్సు ప్రాధాన్యతలను ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వెబ్ ఎంపికల ఆధారంగానే సీట్ల కేటాయింపు ఉంటుంది.
- అమలులో ఉన్న మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులకు కళాశాలలో సీట్లు కేటాయిస్తారు.
- కేటాయించిన సీటుతో విద్యార్థులు సంతృప్తి చెందితే, వారు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీటును ధ్రువీకరించుకోవాలి. నిబంధనల ప్రకారం రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.
- పొందిన సీటుతో విద్యార్థి సంతృప్తి చెందకపోతే తన సీటు రిజర్వేషన్ కోసం రుసుం (ఆన్‌లైన్ ద్వారా) చెల్లించి తర్వాత, రెండో, మూడో దశల్లో వెబ్ ఎంపికల కోసం వెళ్లవచ్చు.
- రిజర్వేషన్ల కింద సీట్ల కేటాయింపు కోసం తెలంగాణ ప్రభుత్వం మీసేవ ద్వారా జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం(సీఎన్‌డీ నంబర్, ఉపకులంతో) నమోదు చేయడం తప్పనిసరి.

బీరప్ప ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే

బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి, మే 15: అనంతపల్లి గ్రామంలో బుధవారం జరిగిన బీరప్ప ఉత్సవాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీటీసీ కంకణాల వనజ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

అనాథ పిల్లలకు చేయూత

అనాథ పిల్లలకు నగదు అందిస్తున్న గ్రామస్తులు

గంభీరావుపేట, మే 15: మల్లారెడ్డిపేటలో అనాథ చిన్నారులకు బుధవారం గ్రామస్తులు రూ.36,300 అందించి ఆర్థిక చేయూతనందించారు. గ్రామానికి చెందిన గాజులపల్లి వినోద ఏడాది క్రితం, వారం క్రితం ముత్యం మృతి చెందడంతో, వారి ఇద్దరు కుమారులు అనాథలైనారు. దీంతో అనాథ చిన్నారులకు గ్రామస్తులు సాయం చేశారు. దాతలు చిన్నారులకు అండగా నిలువాలని వారు కోరారు.



మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

కేక్ కోసి.. స్వీట్లు పంచి..

ఇల్లంతకుంట, మే 15: మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే